
# కురేనీయుడైన సీమోను



## యేసు సిలువను మోసిన సీమోనుపై ధ్యాన పరిశీలన

ఎఫ్. వెనె మేక్ లియోడ్

# కురేనీయుడైన సీమోను
## Simon of Cyrene

**యేసు సిలువను**
**మోసిన వానిపై ధ్యాన పరిశీలన**


రచన
**ఎఫ్. వెనె మేక్ లియాడ్,** కెనడ
Written by
***F. Wayne Mac Leod,*** Canada

అనువాదం
**బ్రదర్.శ్రీను చీకట్ల,** ఇండియా
B.Min., M.A.Litt, M.Ed.,
Translated by
***Bro.Srinu Chikatla,*** India
B.Min., M.A.Litt, M.Ed.,



*Free copies can be had from*
***Global Prayer Army Ministries***
Mobile : +91-9440321077
https://globalprayerarmy.org

# కురేనీయుడైన సీమోను

**రచన:**
**ఎఫ్. వెనె మాక్ లియాడ్,**కెనడ

**అనువాదం:**
**బ్రదర్.శ్రీను చీకట్ల,** ఇండియా

**మొదటి ముద్రణ :** జనవరి 2021

**ఈ పుస్తకము అమ్మకమునకు కాదు.**
**(This book is not for sale)**

**Copyright © F. Wayne Mac Leod**

టైపు & డిజైనింగ్
**జాన్సన్ గ్రాఫిక్స్,**కాకినాడ.

***Contact for free book***
**ఉచిత పుస్తకము కొరకు సంప్రదించండి**
***Bro.Srinu Chikatla***
B.Min., M.A.Litt., M.Ed.,
***+91-9440321077***

GLOBAL Prayer Army MINISTRIES

# విషయ సూచిక


| | |
|---|---|
| ముందుమాట | 5 |
| అధ్యాయం 1. ఆ పేరులో ఏముంది? | 7 |
| అధ్యాయం 2. యేసును అనుసరించవలసి వచ్చెను | 15 |
| అధ్యాయం 3. సిలువను మోస్తూ | 25 |
| అధ్యాయం 4. యెహోవా విన్నాడు | 33 |
| అధ్యాయం 5. సిలువను అప్పగించెను | 41 |
| నా త్రోవకు వెలుగు పుస్తక పంపిణి | 51 |

# ముందుమాట

యేసుక్రీస్తు సిలువ వేయబడేటప్పుడు కురేనీయుడైన సిమోను ప్రస్తావన ఒక అద్భుతమైనటువంటి నిగూఢమైన బైబిలు పాత్రగా ఉంది. నాలుగు సువార్త పుస్తకములలో మూడు సువార్తలలో మాత్రమే అతని పేరు మరియు యేస్తుక్రీస్తు  సిలువను మోసినట్లు ప్రస్తావించబడింది, కాని అతని కోసం కొద్దిమందికి మాత్రమే తెలుసు.

ఆరోజు యేసుక్రీస్తు  నెరవేర్చిన కార్యాలు విషయాలు గురించి ఆశక్తికరమైన వివరాలు మాత్రమే కొన్ని లేఖనాలలో నిగూఢ పరచబడినవి. సీమోను పాత్ర యేసుక్రీస్తు యొక్క సిలువను మోయుటమే కాదుకాని, యేసు క్రీస్తు మన తరుపున సాఫళ్యం చేయవలసిన కార్యాన్ని కూడా మనకు సూచిస్తుది.

యేసుక్రీస్తు గురించి ఆయన పరిచర్య యొక్క ప్రాముఖ్యతను గురించి తెలుసుకొనే లక్ష్యమే ఈ

కూరేనీయుడైన సిమోను అనే వ్యక్తిపై ఈ చిన్న అధ్యయనం. ఈ చిన్న పుస్తకము దేవుని మహిమార్థమై ఆశీర్వదించబడాలని కోరుకుంటూ...

దేవుడు దీవించును గాక
**ఎఫ్. వెనె మాక్ లియోడ్**

# అధ్యాయము 1
# ఆ పేరులో ఏముంది?

నాలుగు సువార్తలలో మూడింటిలో కురేనీయుడైన సీమోను గురించి మనము చదువుగలము.

**"వారు వెళ్ళుచుండగా కురేనీయుడైన సీమోనను ఒకడు కనబడగా ఆయన సిలువ మోయుటకు అతనిని బలవంతము చేసిరి" –మత్తయి *27:32***

**"కురేనీయుడైన సీమోనను ఒకడు పల్లెటూరి నుండి వచ్చి ఆ మార్గమున పోవుచుండగా, ఆయన సిలువను మోయుటకు అతనిని బలవంతము చేసిరి" –మార్కు *15:21***

**''వారయనను తీసికొనిపోవుచుండగా పల్లెటూరి నుండి వచ్చుచున్న కురేనీయుడైన సీమోనను ఒకని పట్టుకొని, యేసువెంట సిలువను మోయుటకు అతని మీద దానిని పెట్టిరి" –లూకా *23:26***

ఈ మూడు వచనాలలో కనబడే ఈ అస్పష్టమైన పాత్ర గురించి మనం పూర్తిగా తెలుసుకుంటాం. ఈ వచనాలు మనకు ఏమి చెబుతున్నాయో పరిశీలన చేసి, సీమోను గురించి మనము ఏమి కనుకొగొనగలము మరియు యేసు క్రీస్తు సిలువ వేయబడే సమయంలో పోషించిన పాత్ర గురించి కనుగొనడమే మన లక్ష్యం. అతని పేరుతో ప్రారంభిద్దాం.

## సీమోను

సాధారణంగా సీమోను అనే పేరు హెబ్రీ మూలాలకు చెందినదని నమ్ముతారు. ఈ పేరు షిమ్యోను అనే పేరునుండి ఉద్భవించింది, దాని అర్థం **"యెహోవా విన్నాడు"**. సీమోను అను పేరుకు మొట్టమొదటి ప్రస్తావన ఆదికాండము *29:33* లో కనబడుతుంది.

**ఆమె మరల గర్భవతియై కుమారుని కని–*"నేను ద్వేషించబడితినన్న సంగతి యెహోవా విన్నాడు గనుక ఇతనికూడ నాకు దయచేసె ననుకొని"* అతనికి షిమ్యోను అను పేరు పెట్టెను. *–ఆదికాండము 29:33***

లేయా ద్వేషించబడితినన్న సంగతి తెలుసుకొని, యెహోవా ఆమె మొఱ్ఱ వినెనని ఆమె తన కుమారునికి షిమ్యోను అను పేరు పెట్టెను.

వికీపీడియా ప్రకారంగా ఈ పేరు మొదటి శతాబ్దంలో పాలస్తీనా యూదులలో అత్యంత ప్రాచుర్యం పొందిన యూదుల పేర్లలో ఒకటి. https://en.wikipedia.org/wiki/Simon_(given_name)

కురేనీయుడైన సీమోను గురించి అతని పేరు హెబ్రీ పేరని ఇది మనకు తెలియజేస్తుంది. ఈ రోజులలో అయితే, మనము వేరువేరు మూలాలకు చెందిన పేర్లు పెట్టుకుంటున్నాము. కాని సీమోను జీవించు రోజుల్లో ఇలా కాదు. ఆరోజుల్లో, ఒక వ్యక్తి యొక్క జాతిని అతడు లేదా ఆమె పేరును బట్టి ఏ జాతిలో జన్మించారో నిర్ణయించడం చాలా సులభం. అలానే సీమోను యూదల వంశమునకు చెందినవాడని చెప్పగలము.

## కురేని

లేఖనాలలో సీమోను గురించి ఒక్క మొదటి పేరుతో మాత్రమే ప్రస్తావించబడలేదు. అతడు అన్నివేళల కురేనీయుడైన సీమోను అని లేదా

కురేనీ ప్రాంతమునుండి వచ్చు సీమోను అని పిలువడ్డాడు.

కురేని ఆఫ్రికా యొక్క ఉత్తర తీరంలో నేటి లిబియా దేశంలో ఉంది. దీనిని క్రీస్తు పూర్వం 7వ శతాబ్ధంలో గ్రీకులు స్థాపించారు మరియు ఆరోజులలో ఇది కొంత వ్యవసాయ ప్రాముఖ్యత ను కలిగిఉంది. ఇది క్రమేపి రోమా సామ్రాజ్యంలో భాగమైంది. కొత్తనిబంధన కాలానికి కురేని పట్టణంలో యూదులు అధిక సంఖ్యలో ఉండేవారు. (ఫిలిప్పి డబ్ల్యు. కంఫోర్ట్, పిహెచ్.డి., వాల్టర్ ఎ. ఎల్‌వెల్, పిహెచ్.డి. (ఇడి), "కురేని", టిండేల్ బైబిల్ నిఘంటువు, ఎలక్ట్రానిక్ ప్రచురణ, ఎల్ ఎ ఆర్ ఐ డి ఐ ఎ ఎన్: సీడర్ రేపిడ్స్, లోవా 2001). యేసును సిలువ వేసే రోజుల్లో పస్కా పండుగను ఆచరించటానికి కురేని పట్టణము నుండి ఈ యూదులు యెరూషలేముకు వచ్చే ఆవకాశం ఉంది. అయితే అతను కురేని నుండి వచ్చాడని అతని పేరు సూచిస్తుండగా, పస్కా పండుగను ఆచరించుటకు యెరూషలేము నకు వచ్చాడని గాని యెరూషలేములో నివసించటానికి కురేని ప్రాంతము నుండి వచ్చాడని గాని లేఖనములలో అస్పష్టంగా ఉంది.

అతడు కురేనీయుడైన సీమోను అలెక్సంద్రు నకును రూపునకును తండ్రి అని మార్కు మనకు బోధిస్తున్నాడు.

**"కూరేనీయుడైన సీమోనను ఒకడు పల్లెటూరినుండి వచ్చి ఆ మార్గమున పోవు చుండగా, ఆయన సిలువను మోయుటకు అతనిని బలవంతము చేసిరి। అతడు అలెక్సంద్రునకును రూపునకును తండ్రి...."** ***మార్కు 15:21,22.***

కూరేని నుండి వచ్చిన సీమోను గురించి **"ఆ మార్గమున పోవుచుండగా"** అని మార్కు 15 వివరిస్తుంది. అతడు ఆ సమయంలో ఆ ప్రాంతానికి కొత్తవానిగాను, ఆ రోజు అతడు మార్గమును పోవుచున్న బాటసారిగా అనేకమంది చూసినట్లుగాను, యెరూషలేములో పుట్టి పెరగని పొరుగు వానిగాను మార్కు మాట్లాడే విధానం ఉంది.

ఇది సీమోను కుమారుల గూర్చిన ప్రస్తావన కాదుకాని, సీమోను ఎవరో అని వివరించడానికి మార్కుకి కష్టమయింది. అతని కుమారులు అలెక్సంద్రు, రూపు వారి మొదటి పేర్లతోనే

ప్రస్తావించబడ్డారు. సీమోనును పేరు ప్రఖ్యాతలు కల్గిన తన కూమార్లను బట్టి మాత్రమే మార్కు గుర్తించాడు.

ఎఫెసులో కలకలం రేగిచున్నప్పుడు యూదులను రక్షించుటకు పేరుకు అలెక్సంద్రు (అలెగ్జాండర్) అనే యూదుడైన నాయకుడు పిలబడినట్లు ***అపొస్తలుల కార్యములు 19:33*** లో వ్రాయబడింది. పేరుకు రూపు అనువానికి మరియు అతని తల్లినకు పౌలు వందనములు పంపినట్లు ***రోమా 16:13*** లో వ్రాయబడింది.

అయితే వీరు కురేనీయుడైన సీమోను కుమార్లుగా చెప్పడం కష్టమయిన, ఆ కాలంలో సీమోను కుమార్లు సమాజములో పేరుగాంచిన వారని పై లేఖన భాగము సూచిస్తుంది.

వాస్తవానికి సీమోను కుమార్లు యెరూషలేము ప్రాంతములో నివసించకుండానే వారి గురించి ప్రజలకు ఎలా తెలుసును అన్న సందేహం మనకు కలుగుతుంది. సీమోను కూరేనును విడిచి తన కుటుంబంతో కలసి యెరూషలేము ప్రాతమునకు వలస వెల్లి ఉండవచ్చునేమో? ఈ ప్రశ్నకు సరియైన జవాబు మన దగ్గర లేదు.

సీమోను ఉత్తర ఆఫ్రీకాలోని కురేనిలో నివశించిన యూదుడై ఉండవచ్చుని మనము ఈ లేఖనములలో మనము నేర్చుకుంటాము. అతనికి యెరూషలేములో ప్రసిద్ధి పొందిన ఇద్దరు కుమారులు ఉన్నారు. అతను ఆ ప్రాంతములో శాశ్వతంగా నివసిస్తున్నాడో లేదా సందర్శించాడో మనకు తెలిది కాని, క్రీస్తు సిలువ వేయబడే సమయానికి మాత్రము అతను అక్కడే ఉన్నాడు. కల్వరి కొండకు ప్రభువైన యేసుక్రీస్తు సిలువను మోయటానికి దేవుడు ఎన్నుకొనిన అస్పష్టమైన వానిగా ఉన్నాడు.

## పరిశీలన కొరకు:

- అతని గురించి కాని అతని నేపథ్యం గురిచి మనకు సీమోను పేరు ఏమి బోధిస్తుంది?
- యేసు యొక్క సిలువను మోయడానికి నేటి లిబియాకు చెందిన ఒక యూదుడిని దేవుడు ఎన్నుకున్నాడనే వాస్తవాన్ని పరిగణించాలి. దేవుడు తన కార్యము కొరకు ఎన్నుకునేవారి గురించి ఇది మనకు ఏమి బోధిస్తుంది?

## ప్రార్థన కొరకు:

- నిష్ప్రయోజనమైన వానిని ఎన్నుకొని, నీ చిత్తము కొరకు వాడుకున్నందకు దేవునికి వందనాలు చెప్పండి. అతను దేవుని బిడ్డగా ఉండుటకు ఆయనను అంగీకరించి నందుకు దేవునికి వందనాలు చెప్పండి. మీ జీవితంలో ఆయన చిత్తమును గ్రహించే శక్తిని అనుగ్రహించమని ప్రార్థించండి.

- ప్రజలను దేవుడు పలువిధాలుగా వాడుకుంటాడు. ప్రభువైన యేసు కొరకు గొప్ప భారాన్ని మోయుటకు ఆయన సీమోనుని ఎన్నుకున్నాడు. దేవుడు మీకు ఇచ్చిన భారాన్ని మోయుటకు మీరు సిద్ధంగా ఉన్నారా? ఆయను వెంబడించుటకు సీమోను చేసినట్లు, మీరు మీ సిలువను మోస్తారా?

# అధ్యాయము 2
# యేసును అనుసరించవలసివచ్చెను

యేసుక్రీస్తు సిలువ వేయబడు సందర్భములో **"సీమోనను ఒకడు పల్లెటూరురినుండి వచ్చినట్లు"** రెండు సువార్తలు మనకు బోధిస్తున్నాయి. (**మార్కు *15:21; లూకా 23:26***). ఈ వచనాలలో ఉన్న **"పల్లెటూరు"** అనే పదము నకు, ఒక పొలము లేదా సాగుభూమిని సూచించే **"అగ్రోస్"** అనే పదము ఉపయోగించడింది.

సీవెూను గ్రామీణ ప్రాతంలో ఎందుకు ఉన్నాడు బైబిలు మనకు చెప్పలేదు. అతను అక్కడ నివసిస్తున్నాడో? అతను అక్కడ పొలము పని చేస్తున్నాడా? పల్లెలో ఉన్న పొలము పని చేసుకొని తిరిగి పట్టణములో ఉన్న తన ఇంటికి తిరిగి వచ్చే వాడా? వంటి విషయాలు మనకు తెలిదు. అయిన ప్పటకి సీవెూను గురించి మార్కు వ్రాసత్తా **"ఆ మార్గమున పోవుచుండగా"** అనే పదమునే అభివర్ణించాడు. కనుక ఈ పదము సీమోను గూర్చి మనకు ఒక మంచి అవగాహన ఇవ్వచ్చు.

---

సీమోను గ్రామీణ ప్రాంతం నుండి యెరూషలేము పట్టణమునకు వచ్చే సమయములో ఏమి జరుగుతుందో గమనించాలి. సరిగ్గా అదే సమయములో యేసుక్రీస్తును రోమన్ సైనికులు అపహాస్యం చేస్తూ కొడుతున్నారు. మరియు ఆయనను యెరూషలేము వీధుల మీదుగా కల్వరి కొండకు నడిపిస్తున్నారు. గొప్ప జనసమోహాముతో ఊరేగింపు వెళ్ళుచుండగా ప్రజలందరు మార్గము ప్రక్కన నిలబడి చూస్తున్నారు. యేసు క్రీస్తును సిలువ వేయటానికి తీసుకెళ్ళేటప్పుడు, ఆయన సిలువను మోస్తుండగా అందరు ఆయననే చూస్తున్నారు.

ఈ నేపథ్యాన్ని మనము ***మార్కు 15:21***లో చదవచ్చును. **"కురేనీయుడైన సీమోనను ఒకడు పల్లెటూరినుండి వచ్చి ఆ మార్గమున పోవు చుండగా, ఆయన సిలువను మోయుటకు అతనిని బలవంతముచేసిరి".** సీమోను ఆ మార్గమున పోవుచుండగా అనగా మరోమాటలో చెప్పాలంటే అక్కడ ఏమి జరుగుతుందో అని ఆగి చూడాలనే ఉద్దేశ్యము అతనికి లేదని తెలుస్తుంది. ఇటువంటి ఊరేగింపులు ప్రతీరోజు సర్వ సాధారనమని అతని పనిమీద అతను వెళ్ళుపోవుచున్నాడు.

అలా వెళుతూ, ప్రభువు సిలువను చూడటానికి రాలేదు. ఆ రోజు ఏమి జరుగు తుందో అతనికి ప్రత్యేకించి ఆశక్తి ఉండకపోవచ్చు. అతనికి వేరే పనులు ఉండి ఉండవచ్చు.

సీమోనుకి తన మనస్సులో ఇతర పనులు చేయవలసి ఉండాగా, దేవుడు ఆ రోజు అతని పట్ల ప్రత్యేకమైన ఉద్దేశము కలిగి ఉన్నాడు. యేసు తన సిలువను మోసికొని వెళ్ళినట్లు, కల్వారికి వెళ్ళే ఊరేగింపు పై యోహాను యొక్క అభిప్రాయము.

**“వారు యేసును తీసికొనిపోయిరి. ఆయన తన సిలువ మోసికొని కపాలస్థలమను చోటికి వెళ్లెను. హెబ్రీ బాషలో దానికి గొల్గొతా అని పేరు.”** ***యోహాను 19:17***.

మరి మిగతా సువార్తలలో, సైనికులు యేసు క్రీస్తు సిలువను మోయుమని సీమోనును బలవంతం చేసినట్లు మనము చూస్తాము. ఇక్కడ వైరుధ్యం ఏమి లేదు. యేసు సిలువను మోయుట ప్రారంభించినప్పుడు సైనికులు ఆయనను విపరీతంగా కొట్టడం వలన ఆయన తన సిలువను మోయలేకపోయాడు.

యేసు తన సిలువను మోయలేకపోచున్నాడని గమనించి, సైనికులు ఆయన కోసం సిలువను మోయగలిగే వ్యక్తికోసం అక్కడ ఉన్న జనసమూహాములో వెదటానికి వెళ్ళారు. ఆ సమయంలో సైనికులు ఎంచుకున్న వ్యక్తి ఆ మార్గమున వెళ్ళుచున్న సీమోను. సీమోను గురించి రోమన్ సైనికుల మధ్య జరిగిన సంఘటి వివరించడానికి ఉపయోగించిన పదాలు చాలా ప్రాముఖ్యమైనవి. యేసు యొక్క శిలువను మోయుమని బలవంతం చేసినట్లు మార్కు మరియు మత్తయి ఇద్దరు వర్ణించారు. అయితే వారు సీమోనును **"పట్టుకుని"** అతనిపై సిలువ పెట్టారని లూకా వర్ణించాడు.

ఒక వ్యక్తి యొక్క సాధారణ దినచర్య గురించిన సందర్భం ఇక్కడ మనముందు కనబడుతుంది. అతనికి ప్రభువైన యేసు పట్ల ఆసక్తి లేదు కాని అతనికి ఏమి జరుగుతుంది. అతనికి యేసు ఎవరో తెలియదు. కాని దేవుడు సీమోను పట్ల ఒక ప్రణాళికను కల్గిఉన్నాడు. అదుకే అతను యెరూషలేముకు వచ్చిన సమయము ఖచ్చితమైనది. అతను సరియైన సమయమునకు సరియైన స్థలములో ఉన్నాడు.

యేసు కొరకు సిలువను మోయటానికి ఎవరో ఒకరిని కనుగొనే నిర్ణయం ప్రణాళికలో లేదు. యేసు తన సిలువను మోస్తూ బాధింపడుచూ తొట్రిళ్ళుచుండగా ఆ క్షణంలో సేనికులు ఆయన కోసం తీసుకురావాలని నిర్ణయం తీసుకున్నారు. జనసమూహాములోకి వెళ్ళి సీమోను చూశారు. వారు అతనిని పట్టుకుని ఆ సిలువను అతనిపై పెట్టారు.

ఇది యాదృచ్ఛికంగా జరగలేదు. యేసు పట్ల ఈ కరుణ వెనుక దేవుని హస్తం ఉంది. సీమోను పల్లెనుండి వస్తాడని దేవునికి ముందే తెలుసు. తన కుమారునియొక్క సిలువను మోయటానికి దేవుడు అతనిని ఎన్నుకున్నాడు. కాని నగరానికి వచ్చేటప్పుడు సీమోను ఇదేమి తెలియదు. కల్వారికి సిలువను మోయాటానికి ఒక వ్యక్తిని వెదకటానికి జన సమూహాములలోనికి వెళతారని సైనికులును దేవుడు నడిపిస్తాడని వారికి తెలీదు.

సీమోను ప్రతీదినములానే తన పనికి వెళ్ళుచున్నాడు. అతనికి యేసు ఎవరో తెలియలేదు. అతడు తన పనికొరకు ప్రతీ దినములానే వెళ్ళుచుండగా అతన్ని పట్టుకున్నారు.

సీమోను యొక్క దినచర్యను రోమను సైనికులు అడ్డుకున్నట్లుగా మానవ ఆలోచన ఉంటుంది, కాని మానవ దృష్టికి మించి మరేదో అక్కడ జరగబోతుంది. అదే దేవుడు సీమోనును ఏర్పరచుకోవడం.

యోహాను 15 అధ్యాయములో ప్రభువైన యేసు ఈ విధముగా మాట్లాడుచున్నాడు :

**"మీరు నన్ను ఏర్పరచుకొనలేదు; మీరు నా పేరట తండ్రిని ఏమి అడుగుదురో అది ఆయన మీకనుగ్రహిచునట్లు మీరు వెళ్ళి ఫలించుటకును, మీ ఫలము నిలిచియుండుటకును నేను మిమ్మును ఏర్పరచుకొని నియమించితిని"యోహాను *15:16.***

అపొస్తలుడైన పౌలు ఎఫెసీయులకు ఈ విధముగా చెప్పాడు:

**"మీ అపరాధములచేతను పాపములచేతను మీరు చచ్చినవారై యుండగా, ఆయన మిమ్మును క్రీస్తుతో కూడా బ్రదికించెను.। మీరు వాటిని చేయుచు, వాయుమండల సంబంధమైన అధిపతిని, అనగా అవిధేయులైన వారిని ఇప్పుడు ప్రేరేపించు శక్తికి అధిపతిని అనుసరించి, యీ**

**ప్రపంచ ధర్మముచొప్పున మునుపు నడుచుకొంటిరి। వారితో కలిసి మనమందరమును శరీరము యొక్కయు మనస్సు యొక్కయు కోరికలను నెరవేర్చుకొనుచు, మన శరీరాశలను అనుసరించి మునుపు ప్రవర్తించుచు, కడమ వారివలెనే స్వభావసిద్ధముగా దైవోగ్రతకు పాత్రులమై యుంటిమి.। అయినను దేవుడు కరుణా సంపన్నుడై యుండి, మనము మన అపరాధములచేత చచ్చినవారమై యుండినప్పుడు సయితము మనయెడల చూపిన తన మహా ప్రేమచేత మనలను క్రీస్తుతో కూడా బ్రతికించెను. కృపచేత మీరు రక్షింపబడియున్నారు.'' ఎఫెసీయులకు *2:1-5.***

సిలువను మోయుమని మరియు యేసు క్రీస్తును వెంబండిచమని ఆయన ఎవరో తెలియని సీమోనును సైనికులు బలవంతం చేసినట్లే, పరిశుద్ధాత్మ దేవుడు కూడ ఆయనను ఎరుగని వారినికూడా క్రీస్తును వెంబడించమని బలవంతము చేయుచున్నది. రక్షింపబడేముందు, అపొస్తలుడైన పౌలుకూడా క్రీస్తు మార్గాన్ని అనుసరించే వారిని హింసిచడానికి దమస్కు వెళ్ళుచుండగా, ఆ రోజు ప్రభువు అతనిని

---

**। కురేనీయుడైన సీమోను**

తన్నుతాను తగ్గించుకొని తన సిలువను ఎత్తుకొని వెంబడించ మని బలవంతం చేసెను.

ఆరోజుకి ఉన్న పౌలు ప్రణాళిక మార్చబడింది. దేవుడంటే ఆశక్తిలేని వ్యక్తి యెరూషలేము నగరములోనికి వెళ్ళేటప్పుడు రక్షకుడిని కలుసుకున్నాడు. ఇది అతను తనకోసం నిర్ణయించుకొన్నది కాదు. ఒకవేళ అతను ఇది ముందే తెలిస్తే యేసును చేరకుండా తన మార్గాన్ని తను వెళ్ళేవాడు. అయినప్పటికి అది అతనికొరకు దేవుని ఉద్దేశ్యం కాదు. దేవుడు సీమోను ప్రత్యేకమైనరీతిగా ఏర్పరచుకొని, అతనిని మానవ చరిత్రలో జరిగినటివంటి సంఘటనలలో ఒకటిగా చేశాడు.

సీమోను వలే మీరు నేను. ప్రభువైన యేసును మరియు ఆయన చేసిన కార్యాన్ని చేపపట్టి మనం జీవించాలి. యేసుని సిలువ వేసే మార్గములో ఏమి జరుగుతుందో తెలుసుకోకుండా సీమోను ఎలా వెళ్ళిపోవుచున్నాడో, మనము కూడా మన జీవితంలో దేవుని ప్రణాళికను గుర్తించకుండానే జీవిస్తున్నాము. యేసు సిలువవేయబడటం మనకు ఎట్టి సంబంధం లేదా, ఆయన సిలువను

మోయుటకు దేవుడు మనలను బలవంతం చేయుటలేదా; రక్షకుడు మనకొరకు ఆ సిలువను మోసాడు అనే అవగాహన లేకుండానే మనము జీవిస్తున్నాము.

మన చుట్టూ ఎంతమంది సీమోనులా ఉ న్నారు. రక్షకునిపట్ల, ఆయన మోసిన సిలువపట్ల అవగాహన లేకుండా ఉన్నారు. ఆయన మనలు చేర్చుకున్నందుకు మనము ఆయనకు ఏవిధంగా కృతజ్ఞత కలిగి ఉండాలి. యేసుక్రీస్తు యొక్క సిలువను మోయుటకు బలవంతము చేయబడిన సీమోను ఒక అవిశ్వాసిగా ఉన్నాడు.

## పరిశీలన కొరకు:

- ప్రభువైన యేసును సిలువ వేయడం పట్ల సీమోను ప్రత్యేకించి ఆసక్తిని కనుపరచలేదని మనకు ఏ ఆధారాలు ఉన్నాయి?
- సిలువను ఎత్తుకొని ఆయనను అనుసరించాలని దేవుడు మనలను బలవంతం చేస్తాడా? ఒకవేళ దేవుడు మనలను బలవంతం చేయక పోతే, క్రీస్తును తెలుసుకునే అవకాశం మనకు దొరుకుతుందా?

- తనపట్ల ఆశక్తి లేనివారికి తనను తాను కను పరచుకోవడంలో దేవుని దయనొందిన సీమోను ఒక ఉదాహరణ ఎందుకు?

## ప్రార్థన కొరకు:

- మనకు ఆయన పట్ల ఆశక్తిలేకుండానే ఆయన మనలను చేరుకున్నందకు ప్రభువుకు కృతజ్ఞతలు చెప్పండి.
- మిమ్ములను తన యొద్దకు చేర్చుకొన్న సంఘటనలు మరియు పరిస్థితులను గూర్చి ప్రభువుకు వందనములు చెప్పండి.
- సీమోను వలె దేవునిపట్ల ఆయన పరిచర్యపట్ల ఆశక్తిలేని స్నేహితులు గాని, బంధువులు గాని మీకు ఉన్నారు? ఉంటే దేవునివైపుకు వారిని నడిపించండి.

# అధ్యాయము 3
# సిలువను మోస్తూ

యేసుక్రీస్తు సిలువను మోయుమని సీమోనును సైనికులు **"బలవంతం"** చేసినట్లు మత్తయి, మార్కు, లూకా మనకు బోధిస్తున్నారు. అయితే, ఇక్కడ స్పష్టంగా వివరించబడనప్పటికీ, చారిత్రాత్మకంగా మొత్తం సిలువ చాలా బరువైనందువలన, సీమోను సిలువ యొక్క అడ్డు కమ్మెను మాత్రమే సిలువ వేయబడే చోటు వరకు మోసినాడు.

ఇంకా చెప్పాలంటే, సీమోను కేవలము సిలువ కున్న అడ్డుకమ్మెను మాత్రమే క్రీస్తును సిలువ వేయు ప్రాతము వరకు మోయమని సైనికులు బలవంతం చేసారు. ఎందుకంటే సిలువ మొత్తం 135 కిలోల (300 పౌండ్లు) కంటే ఎక్కువ బరువు ఉంటుంది. కాని సిలువకున్న అడ్డు కమ్మె యొక్క భారము 45 కిలోల (100 పౌండ్లు) బరువు ఉంటుంది. (https://en.wikipedia.org/wiki/Crucifixion)

---

సిలువ మొత్తం 300 పౌండ్లు (136 కిలోలు) బరువు ఉన్నందున, కేవలము సిలువ అడ్డుకమ్మె మాత్రమే సీమోనును మోయమని సైనికులు బలవంతం చేసారు. 75 నుండి 125 పౌండ్లు (34 నుండి 57 కిలోల) బరువున్న సిలువ అడ్డు కమ్మెను బాధితుడైన సీమోను మెడపై వేసి, రెండు భుజాలతోను సమానంగా పెట్టి మోయించారు. సాధారణంగా, అప్పుడు రెండు చేతులను చాపమని సిలువ అడ్డు కమ్మెకు కట్టారు. (https://www.cbcg.org/scourging-crucifixion.html)

నేరస్థుడు తాను మరణించవలసిన ప్రదేశానికి వీధుల గుండా సిలువను మోసుకొని వెళ్ళడం అవమానకరంగా ఉండేది. ఎందుకంటే బాధితుడు తన ఓటమిని, నిస్సహాయతను అనుభవించడమే మరియు సిలువ వేయడంలో వారి క్రూరత్వం మరియు వేదనకు గురిచేయడమే వారి ఉద్దేశ్యం.

యేసు తన సిలువను గొల్గొతా అను చోటికి మోసుకొని వెళ్ళినట్లు **యోహాను 19:17** మనకు బోధిస్తుంది. అయితే మార్గ మధ్యలో ఎదో ఒక సమయంలో కురేనీయుడైన సీమోను తన భుజాలమీద సిలువను పెట్టుకొని కొంత మార్గం మేరకు మోసాడు.

ప్రభువైన యేసును సిలువను వేయుటలో వారు ఏమీ కనికరించలేదు. ప్రతి విషయం చాలా ప్రాముఖ్యమైనది. సీమోను పట్ల దేవునికి ఒక ప్రణాళిక ఉంది. కొంత మార్గం సీమోను మోయాలన్నదే దేవుని ఎంపికగా ఉంది. ఇక్కడ ఏమి జరుగుతుందో మనం అర్థం చేసుకోవడం చాలా అవసరం.

సైనికులు ప్రభువైన యేసుకు సిలువను కట్టేటప్పుడు, కొంత భాగమైన సిలువ అడ్డ కమ్మెను సీమోనుకు కూడా కట్టారు. కాని ఇంత వివరంగా వివరాలు గుర్తించబడవు. సిలువను మోసినది ఒక దోషి. దోషి అయిన వ్యక్తి సీమోనే గాని, ప్రభువైన యేసు కాదు. క్షమాపణ కావలసినది సీమోనుకి.

సీమోను దోషి మాత్రమే కాదు. అతను మానవత్వానికి ప్రాతినిధ్యం వహించినవాడు. సీమోనును యూదుడని గుర్తుంచుకోండి. అతడు విదేషమైన ఆఫ్రికాలో ఉన్న కురేని ప్రాంతం నుండి వచ్చినవాడు. అతడు యూదలకును, విదేశీయులైన ఆఫ్రికావారికి మరియు మిగత విదేశీయులకును ప్రాతినిధ్యం వహించాడు. అతను మీకు నాకు కూడా ప్రాతినిధ్యం వహించాడు.

ఆరోజు సీమోను యేసుక్రీస్తు వారి సిలువను మోసినప్పుడు, దేవుడు తన కుమారుడు దోషి కాదని లోకానికి చెబుతున్నాడు. సిలువను మోసినవాడు మరణించాల్సి ఉంది. సీమోను యూదులకు మరియు విదేశీయుల ప్రతినిధిగా ఉండి ఆ సిలువను మోసాడు. సీమోను సిలువ భారము మోసేటప్పుడు ప్రజలు ఒక చిత్రాన్ని బావించుకున్నారు. ఆ చిత్రంలో సీమోనును పాపియైన వ్యక్తిగాను, తన పాపభారమును మోస్తున్నట్లుగాను ప్రజలు బావించారు. మానవాళిని దేవుడు ఖండిచాడని వారు చూశారు. ఈ సిలువను మోయవలసినవారు అని, దాని శిక్షను భరించవలసినవారని దేవుడు వారికి చూపిస్తున్నాడు.

సీమోనుపై సిలువను పెట్టి, దానిని యేసు వెంట మోయవలనని బలవంతం చేసినట్లు లూకా చెబుచున్నాడు.

**"వారాయనను తీసికొనిపోవుచుండగా పల్లెటూరి నుండి వచ్చుచున్న కురేనీయుడైన సీమోనను ఒకని పట్టుకొని, యేసువెంట సిలువను మోయుటకు అతని మీద దానిని పెట్టిరి."** ***లూకా 23:26.***

యేసు తాను సిలువ వేయబడే చోటుకి సీమోను నడిపించాడు. ఆవిధంగా చేసి, తండ్రి మనకు అర్థమైనదాన్ని చూపిస్తున్నాడు. పాపానికి శిక్ష మరణం. సీమోను ప్రభువైన యేసు వెంట గొల్గొతాకు వెళ్ళినప్పుడు, మరణశిక్ష ఎలా ఉంటుందో మొట్ట మొదటి సారి తెలుసుకున్నాడు. యేసును సిలువపై వేసి మేకులు కొడుచున్నప్పుడు, యేసు పడే బాధను సీమోను కళ్ళారా చూసాడు.

కొన్ని సందర్భాలలో, సువార్త సందేశము పాపం మరియు తీర్పు యొక్క వాస్తవికతను తక్కువగా చూపిస్తుంది. ఇందును బట్టి, మీరు పాపులని దేవుని ఉగ్రతకు పాత్రులని మనం ప్రజలకు చెప్పలేము. మనం ప్రకటించే సువార్త ఆశీర్వదములు దీవెనల సువార్తగా ఉంటుంది. దేవునిని చేరుకుని మంచి జీవతం జీవించండి అని ప్రజలకు బోధిస్తాము. ప్రభువైన యేసు నందు మనకు అనుగ్రహించబడు అద్భుతమైన దీవెనలు కొరకు శోధించటం కాదుగాని, మనము పాపులమని, పాపములో జీవిస్తున్నామని మాత్రం ఎప్పటికిని మర్చిపోకూడదు.

మన అపరాధాన్ని మనము గ్రహించే వరకు, క్రీస్తు కృపా సంపూర్ణతను మనము ఎప్పటికి గ్రహించలేము.

క్రీస్తు సిలువ వేయబడే చోటుకి ఆయన సీమోనును నడిపించే ఆ దృశ్యం దగ్గరే ఒక్క క్షణం అగుదాము.

సీమోను సిలువను మోసే దృశ్యం మనముందు ఉంది. అతను మనందరి కొరకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. యూదులు మరియు విదేశీయులు ఇరువురును దేవుని ముందు అపరాధులైన ఉన్నారు. మనము సిలువను మోయవలసిన వారమైన ఉన్నాము. మన జీవితాలలో దేవుని యొక్క తీర్పును బట్టి మన భుజాలపై ఆ పాప భారమును మోస్తూ గొల్గొతా కొండపై మనము నిలబడవలసి వచ్చునని గ్రహించాలి. కాని మన పాపభారాన్ని ఆయన మోసాడు.

- క్రీస్తు మరణమును మనము గ్రహించామా?
- మనము ఆ సిలువను మోయవలసినవారమని గ్రహించామా?

- మనము పొందవలసిన అవమానమును ఆయన పొందెనని మరియు మనము చెల్లించవలసిన క్రయ ధనమును ఆయన చెల్లించెనని మనము గ్రహిచామా?
- ఆ సిలువ అడ్డు కమ్మె భారమును మన భుజాలపై వేసుకున్నట్లు బావించామా?
- మనకు అనుగ్రహించిన రక్షణను పొందుకోవడం ఎంత సులభము.
- దేవుడు మన పాపములను గురించి చాల లోతుగా మనకు గ్రహింపును అనుగ్రహించుట ద్వారా ఆయన కృపను మనపై కుమ్మరించాడు.

## పరిశీలన కోసం:

- యేసుక్రీస్తు వారి సిలువను మోయటానికి సీమోను తగినవాడని దేవుడు ఎందుకు చూసాడని నీవు అనుకుంటున్నావు? నీకు నాకు ఈ దృశ్యం ఎలా వర్తిస్తుంది?

- దేవుని ముందు మన పాపాన్ని, అపరాధాన్ని ఒప్పుకొనే గ్రహింపు ఎందుకు ప్రాముఖ్య మైనది? పాపమును గురించి బోధించడంలో సంఘం నిజాయితిగా బోధించగలదా?

- మన అపరాధాన్ని గ్రహించకపోయినట్లయితే మనము నిజముగా యేసుక్రీస్తు వారి కృపను పొందుకోగలమా?

## ప్రార్థన కొరకు:

- సిలువపై నీ స్థానాన్ని ఆయన భరించి, ఆయన పొందిన వేదనను గ్రహించుటకు ప్రభును ప్రార్థించండి.

- విశ్వాసులుగా మన జీవితాలలో పాపము, దాని భారము యొక్క ప్రభావము పై మనకు గ్రహింపు కొరకు దేవునికి ప్రార్థించండి.

# అధ్యాయము 4
# యెహోవా విన్నాడు

1వ అధ్యాయంలో, మనము సీమోను అను పేరు గురించి మాట్లాడుకున్నాము. ఈ పదం హెబ్రీ మూలమునుండి ఉద్భవించింది, దాని భావం **"వినుట"**. ఆ పేరు ఉద్భవించిన పదం ఈ క్రింది విధంగా నిర్వచించబడింది:

**వినుట**

సామా, షా-మమ్; తెలివిగా వినుట (కొన్నిసార్లు శ్రద్ధగా వినుట) (స్ట్రాంగ్ జేమ్స్ ఎస్.టి.డి, ఎల్ఎల్డి.,అధీకృత ఆంగ్ల సంస్కరణతో హెబ్రీ బైవిలు పదాల సంక్షిప్త నిఘంటువు; లారిడియన్: లారియన్, లోవా, ఎలక్ట్రానిక్ ఫైల్స్ కాపీరైట్ 2015, సర్వ హక్కులు లారిడియన్వే)

విషయం ఏమిటంటే, విన్న వ్యక్తి పురుషుడైన, స్త్రీ అయిన, వారు వినిన దానిని విన్నట్టే చేస్తారు.

వినుట అనగా కేవలం పదాలను గ్రహించడం కాదుకాని, వేదన మరియు బాధను తగ్గించడం లేదా వినిన అవసరాలకు స్పందించడం.

లేయా తన కుమారునికి షిమ్యోను అను పేరు పెట్టినప్పుడు, తన భర్త ప్రేమను పొందకోలేదు కాబట్టి, దేవుడు తన మొఱ్ఱను వినెను అని అవిధంగా చేసింది.

దేవుడు ఆమె అవసరాన్ని గ్రహించి ఆమె బాధను తీసివేసి దయతోను, కృపతోను తనకు ఒక కుమారుని అనుగ్రహించెనని, లేయా తన మనసులో అనుకున్నది.

ఈ సందర్భంలో సీమోను పేరు యొక్క అర్థం మరియు మూలాన్ని మనం ఎందుకు పరిగణించాలి?

ఈ సన్నివేశాన్ని మరళ ఒక్క క్షణం ఆపి, ఏమి జరిగిందో పరిశీలన చేద్దాం. ఇక్కడ మన ముందు సీమోను అను వ్యక్తి ఉన్నాడు. అతని పేరు యొక్క అర్థం **"యెహోవా విన్నాడు"**. ఆ మనుష్యుడు యేసుక్రీస్తు వారి సిలువను మోస్తూ, యేసుని సిలువ వేయబడు చోటుకి నెమ్మదిగా కదులుచున్నాడు.

పైకి కనిపించే దృశ్యములన్నిటికి, ఇది ఒక ఓటమి యొక్క దృశ్యం. రోమను సైనికుల చేతిలో యేసు సిలువ వేయబడుచున్నాడు. యెరూషలేము యొక్క ప్రజలు చాలమంది ఆయన బోధన తిరస్కరించారు. మత పెద్దలు ఆయనను మెస్సయ్యగా అంగీకరించలేదు. వారే ఆయన మరణమునకు కారణమయ్యారు. ఆయన అంతిమ ఓటమిగా బావించి వారు సంతోషిచారు.

అయితే, యుదులకు, రోమను పెద్దలకు దేవునినుండి ఒక గొప్ప సూచన కనబడలేదు. యేసు తన సిలువను మోసేటప్పుడు పేరుకు **"యెహోవా విన్నాడు"** అను అర్ధం కలిగిన ఒక వ్యక్తి ఆయన వెంట వెంబడించాడు. దీనిని ఒక్కసారి పరిశీలించండి. మానవ గ్రహింపుతో చూస్తే ఇది ఓటమిని సూచిస్తుంది, వాస్తవానికి దేవుడు వారి మొఱ్ఱను విన్నట్లు లోకానికి చెప్పే మార్గం. ఆయన వారి అవసరతను గుర్తించాడు. సీమోను ఆరోజు సిలువనొద్దకు యేసుక్రీస్తును వెంబడించి యుదులకు, విదేశీయులకును ప్రాతినిధ్యం వహించి, **"నీ అక్కరను నేను గ్రహించి నీ మొఱ్ఱను నేను విన్నాను"** అని ఆయన చెబుతున్నాడు.

---

సీమోను అను పేరును చెవితో వినుట గురించి కాదుకాని, దయ మరియు కరుణతో స్పందించడం. **"యెహోవా విన్నాడు"** అనే పదాలు యేసుక్రీస్తు వారి ప్రత్యక్షతను సూచిస్తాయి. ఆయన తన తండ్రి ప్రతిస్పందన. నశించుఆత్మల మొఱ్ఱలు తండ్రి చెవులకు వినబడి, దానికి జవాబుగా ఆయన తన అద్వితీయ కుమారుడను ఈ లోక నశించుపోవుచున్న ఆత్మలను రక్షించుట కొరకు అనుగ్రహించాడు.

యూదుల దృష్టిలో, యేసుక్రీస్తు తనను తాను దేవుడునని ప్రకటించుకున్నందున సిలువ వేయబడ్డాడు. రోమప్రజల దృష్టిలో, ఆయన వారికి ఇబందికరగా మారుటవలన. తండ్రియైన దేవుని దృష్టిలో, పాపపు బంధకాలలో నశించు పోవుచున్న మానవాళి వేదనలు ఆయన వినుట వలన యేసుక్రీస్తు సిలువ వేయబడ్డాడు.

సీమోను సిలువను మోస్తున్నప్పుడు, అతను యేసును గురించి **"ఆయన మా మొఱ్ఱ విన్నాడు"** అనే ప్రకటన చేస్తున్నాడు. నా ముందు వెళ్ళుచున్న ఈ యేసుక్రీస్తు మీ అక్కరను గ్రహించి, దానిని తీర్చుడానికి ఈ లోకానికి వచ్చాడు. ఏదో ఒక

నేరము చేయుట వలన సిలువ వేయబడుటలేదు కాని దేవుని నుండి మన ఎడబాటుకు ఒక పరిష్కారము అనుగ్రహించుటకు మనకొరకు ఆయన సిలువలో మరణించాడు. మనలను క్షమించుటకును, నూతనపరచుటకును ఆయన వచ్చాడు. కడుగుటకును, స్వస్థపరచుటకును ఆయన వచ్చాడు. మన నిరాశ, ఆవేదనలు విన్నందున ఆయన కొరకు వచ్చాడు.

సీమోను, ప్రభువైన యేసుతో గొల్గొతాకు వెంబడించినప్పుడు అతను తన పేరుకు ఉన్న ప్రాముఖ్యతను గ్రహించాడని నేను అనుకోను. కనీసం ప్రజలైన గ్రహించారని నేను అనుకోను. అయితే, ఒక్క క్షణం ప్రభువు మాట పరిగణలోనికి తీసుకున్నవారకందర్ని ఆయన రక్షిస్తాడు.

విచారించవలసిన గొప్ప మెల్లని విషయం, శాంతమైన మాట. తండ్రి తన ఉద్దేశాన్ని శాంతముగా ప్రకటించాడు. ఆరోజు జరుగవలసిన వాటిని బట్టి దేవుడు సీమోను పేరు ద్వారా శాంతము వహించాడు. ఆ రోజు రోమీయులు అదుపులో లేరు. ఆ రోజు తండ్రి చేయి శాంతముతో తన చిత్తమును నెరవేర్చింది.

యేసు తన ప్రాణాలను అర్పించే చోటుకు నెమ్మదిగా కదులుచున్నప్పుడు, ఆయన సీమోనును తనతోపాటు తోడుకొనివచ్చాడు. క్రీస్తు ఎవరో తెలియని సీమోను **"ఆయన విన్నాడు"** అనే ప్రవచనాత్మక మాటలు పలికాడు. తండ్రియైన దేవుడు విన్నాడు, ఇదియే దానికి సమాదానము. మన పాప క్షమాపణ కొరకు దేవుని పరిశుద్ధమైన గొర్రెపిల్లగా తనును తాను అర్పించుటకు తండ్రి తన కుమారుడిని పంపాడు. తన కుమారుడిని అనుసరించడానికి సీమోనును ఎన్నుకొనుటలో తండ్రి తాను నెరవేర్చవలసిన చిత్తమును ప్రకటించాడు. తరతరాల నుండి చేయుచున్న ప్రార్ధనలకు సమాధానం తన కుమారుని ద్వారా నెరవేర్చాడు.

## పరిశీలన కొరకు:

- సీమోను పేరులో ఉన్న ప్రాముఖ్యత ఏమిటి? ఈ సందర్భంలో ఇది ఎందు ముఖ్యమైనది?
- ఆ రోజు ఉన్న ప్రజలలో చాలమందికి సీమోను పేరుకు ఉన్న ప్రాముఖ్యత గురించి తెలియదు. ఈవిధంగా దేవుడు శాంతముగా మట్లాడతాడని నీవు అనుకుంటున్నావు?

దేవుడు చెప్పే విషయాన్ని మనము తరచు మరచిపోతామని అనుకుంటున్నావా?

- సీమోను పేరు ద్వార మాట్లాడిన దేవుని మాట పూర్తిగా ఓటమిగా మనవ దృష్టికి కనిపించిన సందర్భం ఆయన నియంత్రణలోనే ఉందని ఎలా వెల్లడించింది.

## ప్రార్ధన కొరకు:

- మీ జీవింలో సంభవించే విషాదాన్ని ఆయన నియంత్రించుచున్నదుంకు ఆయనకు వందనాలు చెప్పండి.
- నీ అక్కరలో ఆయన నీకనుగ్రహించు సహాయం కొరకు ఆయనకు వందనాలు చెల్లించండి. దేవుడు మన మొర విని మనకు సమయానికి జవాబు ఇస్తునందుకు ఆయనకు వందనాలు చెప్పండి.
- ఆయన అనుగ్రహించు సహాయమును గ్రహించుటకు మీ కనులను, చెవులను తెరవమని ఆయనకు ప్రార్థించండి. ఎటువంటి పరిస్థితులలోనైనా ఆయన నీ కొరకు చేయు కార్యమును చూచే కన్నులను అనుగ్రహించమని ఆయననకు ప్రార్థించండి.

# అధ్యాయము 5
# సిలువను అప్పగించెను

యూదల తరుపున, విదేశీయుల తరుపున కురేనీయుడైన సీమోను ఎలా ప్రాతినిధ్యం వహించాడో మనము చూశాము. మన అపరాదమును బట్టి మరణశిక్షను పొదవలసిన మనము దేవుని కుమారుడైన యేసుక్రీస్తు పై తిరుగుబాటు చేసిన మనందరి కొరకు సిలువను మోయుటలో ప్రాతినిధ్యం వహించిన సీమోను సామర్థ్యం వెల్లడించబడింది.

యేసు సిలువ వేయబడు చోటునకు సీమోను **"యేసు క్రీస్తు వెనుక"** సిలువను మోసుకొని వెళ్ళాడని **లూకా 23:26** చెబుతుంది. ఒక్క క్షణం ఆగి సీమోను మనస్సులో ఏమి జరిగిందో పరిశీలిద్దాం. అతను గొల్గొతా మార్గంలో శిలువను మోస్తున్నాడు. సాధారణంగా ఇది కష్టమైన పని. మానసికంగా సిలువను మోయాలంటే చాలా బరువును మోసి భరించాలి. సిలువ అనేది

కలుగబోవు బాధలకు, మరణానికి గుర్తుగా ఉంది. అపరాధియైన నేరస్థుని జీవితానికి ఇది ముగింపు. నేరము చేసిన నేరస్థులకు వారి నేరములను బట్టి వారికి ఏ శిక్ష పడుతుందో వారికి ముందుగానే తెలుసు. చూడటానికి వారు ఏ నేరము చేయని వారిగానే కనబడతారు. కాని చివరకు శిక్షపడేసరికి వారు చాలా వేదనకు గురి అవుతారు. సిలువపై వెళాడుతూ మరణిస్తున్న వారిని ప్రజలు ఎగతాళి చేస్తూ అవమానిస్తారు. అప్పుడు నేరస్థులు సహజంగానే నిరాశ, నిస్సహాయతలకు గురి అవుతారు. ఆరోజుల్లో సిలువ మరణమనేది నేరస్థులను బాధించడానికే రూపొందించారు.

కురేనీయుడైన సీమోను వద్దకు తిరిగి వద్దాం. సిలువను మోయటం అనేది అతనికి చాలా కష్టమైనప్పటికి, అతని విషయంలో అది అతనికి చాలా భిన్నంగా ఉంది. అతను మోసిన సిలువపై అతను మరణించడానికి కాదు. ఆ సిలువ యేసుక్రీస్తు మరణించడానికి. అతనిని గొల్గొతాకు తీసుకొచ్చినవారే ఆ వేదన, బాధలను భరించవలసి ఉంది. సీమోను కల్వరికి వచ్చిన తరువాత మాత్రమే, తాను మోసిన ఆ సిలువను

ప్రభువైన యేసుక్రీస్తునకు తిరిగి ఇవ్వాలని తెలుసు.

యేసుక్రీస్తు యొక్క సిలువ నొద్ద కురేనీయుడైన సీమోను ఒక శక్తివంతమైన చిహ్నంగా ఉన్నాడు. యూదులకు, విదేశీయులకు ప్రతినిధిగా సీమోను యేసుక్రీస్తు వారి సిలువను మోసాడు. భూసంబంధమైన అధికారులు యేసును దోషిగా తీర్పు చెప్పగా, తండ్రియైన దేవుడు కూడా అదే రోజు తన చిత్తమును నెరవేర్చాడు. అక్కడ కల్వరికి సిలువ భారమును మోసిన సీమోను ఉన్నాడు. యేసుక్రీస్తు అపరాధి కాదని, మానవాళిగా మనమే అపరాదులమని సిలువను మోయుట ద్వారా సీమోను తెలియజేసాడు.

దేవుని తీర్పును బలయులుపరచడం లో సీమోను ఒక ప్రత్యేకమైన ప్రాతినిధ్యం వహించుటకంటే, సీమోను ఆయన కుమారుడును అయిన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క దేవుని దయను, కరుణను కూడా తెలియజేసాడు. సీమోను గొల్గొతా వద్దకు చేరినప్పుడు, సిలువను యేసుకు అప్పగించాడు. యేసు తాను మనస్ఫూర్తిగా యూదల కొరకు, లోకము కొరకు

తన శరీరాన్ని ఆ సిలువపై ఉంచాడు. యేసు మనకొరకు మరణించాడు. మనము చెల్లించవలసిన క్రయధనమును ఆయన మనకొరకు చెల్లించాడు.

ఆరోజు ఒక గొప్ప వేడుక జరిగింది. మనకొరకు సీమోను సిలువ అడ్డుకమ్మెను మోసి వెనుకకు వచ్చాడు. అప్పుడు యేసును సీమోను స్థానంలో సిలువై ఉంచారు. సైనికులు సిలువకు ఆయన చేతుల మణికట్టులలోను మరియు కాళ్ల లోను మేకులను కొట్టి అందరికి కనిపించేందుకు సిలువను పైకి లేపారు.

సీమోను చేసిన కార్యమునుండి మనము గ్రహించవలసిన విషయం ఏమనగా, అసూయ పరులైన నాయకులు తమ అధికారములను, జీవితములను కాపాడుకొనుటకొరకు యేసును సిలువను వేసారని కాదు. సిలువ మరణమనేది ఇది ఒక ప్రత్యామ్నాయ మరణము గురించి. ఇది మన తరుపున ఆయన మరణించుటను గూర్చి. ఇది ఒక నిరపరాధి, అపరాధుల తరుపున స్థానములో ఉండుటను గూర్చి. దేవుని భయంకరమైన తీర్పు నుండి అపరాధులను విడిపించుటను గూర్చి.

కురేనీయుడైన సీమోను దేవుని సువార్తను అందించే మార్గముగా ఉన్నాడు. క్రీస్తును సిలువ వేసే కథనంలో సీమోను ఒక ప్రత్యేక పాత్రను వహించాడు. అతను కేవలం బాటసారి కాదు, యేసు మనకొరకు చేసిన కార్యమును లోకానికి తెలియుజేయు పరికరముగా ఉన్నాడు. దేవునిపట్ల ఆశక్తి లేనివారికి, ఆయన కుమారుని వెంబడించుటకు ఆశక్తిని కలుగజేయుటను సీమోను పాత్ర తెలిపింది. రక్షింపబడని వారికి కొరకు అతను ఒక ప్రోత్సాహంగా ఉన్నాడు. మన మొఱ్ఱను ఆలకించేది దేవుడేనని సీమోను తెలియజేసాడు. తగిన కాలమందు మన అక్కరను బట్టి దేవుడు స్పందిస్తాడని అతడు మనకు తెలిజేస్తున్నాడు. దేవుని యందు వినగలిగే వారి కొరకు ఇది ఒక విశ్వాసపు పిలుపు.

చివరిగా, యేసుక్రీస్తు వారి ప్రత్యామ్నాయ సిలువ మరణము గురించి సీమోను మనకు బోధిస్తున్నాడు. యేసుక్రీస్తు మన స్థానంలో మరణించాడు. దేవుని ముందు మనము అపరాధులము అనుటలో సందేహమే లేదు. సీమోను వలే, మనము కూడ క్రీస్తు సిలువ భారమును మన భుజలపై మోయాలి. మనము

కూడ మన అపరాధములను బట్టి, మన తిరుగబాటును బట్టి సిలువ వేయబడాలి. అయితే సీమోను మాదిరిగా, మన సిలవ భారమును ప్రభువైన యేసు క్రీస్తు పై మోపాలి. అపరాధుల మైన మనము సిలువ అడ్డు కమ్మెను మన భుజములపై ఎత్తికొని సిలువ భారమును భరించుటకు సిద్దపడి క్రీస్తునొద్దకు చేరాలి. అయితే మనము ఆయన పిలుపును విని మన సిలువ భారమును ఆయన పాదముల నొద్ద నుంచి మనము వెనుకకు రావాలి. మనము వెనుకకు వచ్చినప్పుడు, క్రీస్తు మన అపరాధములు గ్రహించి, మన సిలువ భారమును మన స్థానములో భరిస్తాడు. మన బాధ, వేధనలను ఆయను మనకొరకు భరిస్తాడు. మనము చెల్లించవలసిన క్రయమును మనకొరకు ఆయన చెల్లిస్తాడు. మన శిక్ష రద్దుచేయబడు తుంది. మనము చెల్లించవలసినది చెల్లించబడుతుంది. నేను భరించిన అవమానము మరియు అపరాధము నుండి విముక్తుడవుతాను. యేసుక్రీస్తు మన భారమంతా ఆయన భరిస్తాడు.

మీరు దేవుని ప్రమాణానికి లోబడి ఉన్నారని మీరు గుర్తించారా? మీరు పాపులుగా తీర్పు

తీర్చుబడ్డారనే వాస్తవాన్ని అంగీకరిస్తారా? మీరు మీ సిలువను ఎత్తుకొని మీ అపరాధాన్ని దేవుని ముందు ఒప్పుకొంటారా? మీరు మీ అపరాధాన్ని పూర్తిగా అంగీకరించి, మీ అవమానాన్ని యేసు పాదాల నొద్ద ఉంచి మీ ఓటమిని, తిరుగు బాటును ఒప్పుకుంటారా? అయితే మీరు ఆ అపరాధాన్ని ఆయన యొద్ద వదిలేస్తారా? మీ కొరకు యేసు సిలువపై తన ప్రాణాన్ని అర్పించాడని నమ్మి ఆయనను అంగీకరిస్తారా? మీ స్థానములో మరణించి, మీ మరణమును భరించి గెలిచిన, జయించిన వానిని మీరు ఆరాధిస్తారా? మా తరుపున ఈ పుస్తకము చదువు ప్రతీ ఒక్కరికి క్రీస్తు యొక్క ఉన్నతమైన కృపను దేవుడు మీకు అనుగ్రహించును గాక.

## పరిశీలన కొరకు:

- సీమోను సైనికుల యొక్క యాదృచ్ఛిక ఎంపిక అని అనుకుంటున్నారా లేదా ఒక ప్రత్యేకమైన ప్రణాళిక కొరకైన దేవుని పరికరం అనుకుంటున్నారా? వివరించండి.
- సువార్త సందేశాన్ని సీమోను ఎలా వివరించాడు?

- ఈ లోకము సిలువను ఏవిధంగా పరిగణించింది మరియు సిమోనులో సిలువను దేవుడు ఏవిధముగా పరగణించాడో వ్యత్యాసమును వివరించండి?
- నీ పాపమును క్రీస్తునందు విడిచిపెడతావా? నీ పాప భారమును ఆయనపై మోపుదువా?

## ప్రార్థన కొరకు:

- నీ శిక్షను ఆయన భరించినందుకు, ప్రభువైన యేసుక్రీస్తునకు వందనాలు చెల్లించు. పాప భారమునుండి విడుదల పొందుకున్న నీవు, యదార్ధముగా జీవించటానికి కృప దయచేయమని ఆయనకు ప్రార్థించండి.
- ఏ అపాయము జరగనందుకు ఆయనకు వందనాలు చెల్లించు. నీ జీవితంలో సంభవించు ప్రతీ సందర్భంలో ఆయన నీతో ఉన్నందుకు ఆయనకు వందనాలు చెల్లించు. సీమోను వలె దేవుని హృదయమందు ఒక బాటసారిగా ఉన్నందుకు వందనాలు చెల్లించు.
- యేసుక్రీస్తు సిలువను గూర్చిన ప్రణాళిక

మీరు గ్రహించలేకపోతే, మీ తరపున ఆయన నెరవేర్చిన కార్యం నిమిత్తం మీ హృదయాన్ని తెరచుటకు కొంత సమయం కేటాయించండి.

- నీ పాపాన్ని గుర్తించు, దానికి కావలిసిన క్షమాపనను గుర్తించు. మీ అపరాధముల యొక్క క్షమాపణ కొరకు ప్రభువైన యేసు యొద్దకు చేరుకొనుము.

# నా త్రోవకు వెలుగు
# పుస్తక పంపిణి

నా త్రోవకు వెలుగు పుస్తక పంపిణి అనేది ఆసియా, లాటిన్ అమెరికా మరియు ఆఫ్రికాలోని అవసరంలో ఉన్న సువార్త పనివారికి చేరే పుస్తక రచన మరియు పంపిణి పరిచర్య. అభివృద్ధి చెందుతున్న దేశాలలో చాలామంది సువార్త పనివారికి, బైబిల్ శిక్షణ పొందుటకు లేదా వారి పరచర్యలకొరకు మరియు వారి వ్యక్తిగత ప్రోత్సాహానికి కొనటానికి అవసరమగు బైబిలు అధ్యయన వనరులు లేవు. ఎఫ్. వెనె. మాక్ లియోడ్ ప్రపంచ వ్యాప్తంగా సువార్త పనివారికి, అవసరతలో ఉన్న సేవకులకు, ఉచితంగా పంచుటకు గాని, ధరకు అమ్ముటకు గాని గురిని కలిగి, యాక్సన్ ఇంటర్నేషనల్ పరిచర్యలతో పని చేస్తు పుస్తకములను రచించుచున్నారు.

నేటికి ఈయన రచించిన పుస్తకములు అరువది పైన దేశాలలో విశ్వాసుల

ప్రోత్సాహములోను, సువార్త పనిలోను, బైబిలు పాఠశాలలోను, సంఘములలోను ఉపయోగించ బడుతున్నాయి. ఈ శ్రేణిలోని పుస్తకాలు ఇప్పుడు అనేక భాషలలోకి అనువదించబడ్డాయి. వీలైనంత ఎక్కువ మంది విశ్వాసులకు వాటిని అందుబాటులో ఉంచడమే మా లక్ష్యం.

ఎల్‌టిఎంపి యొక్క పరిచర్య విశ్వాస మూలమైన పరిచర్యగా పనిచేస్తూ, పుస్తకాలను పంపిణీ చేయడానికి అవసరమైన వనరుల కోసం వేము ప్రభునందు విశ్వసిస్తున్నాము. ప్రపంచవ్యాప్తంగా విశ్వాసులను ప్రోత్సహించడం మరియు బలోపేతం చేయడమే మా లక్ష్యం. ఈ పుస్తకాల అనువాదం మరియు మరింత పంపిణీ కొరకు ప్రభువు ద్వారములు తెరవాలని మీరు ప్రార్థిస్థారా? నా త్రోవకు వెలుగు పుస్తక పంపిణి గురించి మరింత సమాచారం కొరకు www.lighttomypath.ca వద్ద మా వెబ్‌సైట్‌ను సందర్శించండి.